2) This cloth is transparent (fine).

3) Sweet mangoes are available in that big shop.

4) He wore a white shirt.

5) Children should drink thick milk.

6) Blood is thick; water is thin.

UNIT 10

Adverb

10.1 As in English, an adverb in Telugu modifies the verb, e.g. నెమ్మదిగా [nemmadigā] నడుస్తున్నాడు. 'He is walking slowly.'

10.2 A very common ~~type of~~ method employed in forming adverbs is to add [-gā] 'like, ~~to become~~ being' to nouns and adjectives, e.g.

మంచి	[maṃci]	'goodness'	మంచిగా	[maṃcigā] 'well'
పెద్ద	[pedda]	'big, big person'	పెద్దగా	[peddagā] 'loudly'
చిన్న	[cinna]	'small, small one'	చిన్నగా	[cinnagā] 'like-small' 'thinly'
ఎర్ర	[erra]	'red'	ఎర్రగా	[erragā] 'being red'
తెల్ల	[tella]	'white	తెల్లగా	[tellagā] being white'
బాగు	[bāgu]	'nice, beauty'	బాగా	[bāgā] 'nicely'
మెత్త	[metta]	'soft'	మెత్తగా	[mettagā] 'softly'

10.21 Any noun can become an adverb by the addition of [-gā] or [-lā/-lāgā] 'like', e.g.

పెద్దది	'a big one'	పెద్దది-గా	'like a big one'
మంచివాడు	'a good man'	మంచివాడుగా	'like a good man'
అందం	'beauty'	అందంగా	'beautifully'
గుండ్రం	'round'	గుండ్రంగా	'roundlike'

10.3 There are certain words, which occur only adverbially, e.g. అలా గా – అల్లా గా – అట్లా గా [1] 'that manner'

---

[1] The three forms in each set occur in different dialects of standard speech.

ఇలా గా – ఇట్లా గా – ఇట్టా గా 'this mannēr'

ఎలా గా – ఎట్లా గా – ఎట్టా గా 'which manner or how?'

10.4 Model sentences:

1. ఆ పిల్ల పెద్దగా ఏడుస్తున్నది . 'That child is crying loudly.'
2. నాకు తెలుగు బాగా వచ్చింది . 'I ~~have known~~ knew Telugu well.'
3. ఆ అమ్మాయి అందంగా ఉంటుంది . 'That girl is pretty.'
4. దొంగ నెమ్మదిగా లోపలికి దూరాడు . 'The thief slowly crept inside.'
5. మబ్బులు తెల్లగా ఉన్నాయ్ . 'The clouds are white.' (white-like)
6. గుర్రం జోరుగా పరుగెత్తు తున్నది . 'The horse is running fast.'
7. ఈ ఊళ్ళో వానలు ఎక్కువగా పడలేదు . 'It did not rain very much in this village.'
8. మీరు చాలా తొందరగా మాట్లాడుతారు; కొంచెం నెమ్మదిగా మాట్లాడండి . 'You speak very fast; speak a little slowly er.'
9. ఆమె చీకట్లో ఒంటరిగా ఎలా వెళ్తుంది . 'How can she go alone in the darkness.'
10. ఆయన ఇక్కడికి ఎలా వచ్చారు? . 'How (what manner) did he come here?'
11. ఒకసారి అలా చూడండి . 'Once, (you) look that way.' (that manner)
12. ఇలా చెయ్యాలి; అలా చెయ్యవద్దు . '(You) should do (it) this way; don't do (it) that way.'
13. ఈ పాలు పలచగా ఉన్నాయి . 'This milk is diluted.'
14. నిమ్మ పండ్లు పుల్లగా ఉన్నాయ్ . 'Limes are sour.'
15. మీరు మాటలు మెత్తగా చెబుతారు . 'You speak softly.'
16. మీరు తెచ్చిన పండ్లు తియ్యగా ఉన్నాయ్ . 'The fruits which you brought are sweet.'
17. ఆయన పెద్దమనిషిగా కనబడుతున్నారు . 'He looks like a gentleman.'
18. ఈ వైపు తిన్నగా పోతే ఆస్పత్రివస్తుంది . 'If (you) go straight in this directioh, you get to the hospital.'

19. వాడు పోకిరి మనిషిలాగా ఉన్నాడు. 'He looks like a rogue.'

20. ఇది పంచదారలా గా లేదు; ఉప్పు లా గా ఉంది. 'This is not like sugar, it is like salt.'

Note that each adverb underlined above is followed by a verb.

10.5 A number of onomatopoetic words are used adverbially, e.g.

1. వాడు గబగబ వెళ్ళాడు. 'He went fast.'
2. ఆమె కిలకిల నవ్వింది. 'She giggled.'
3. గంటలు గణగణ మంటున్నాయి, 'The bells rung ding dong' (bells are sounding "gaṇagaṇa")
4. గుండె ఝల్లుమన్నది. 'The heart received a shock.' (lit. heart said 'jhal')

In sentences 3 and 4 -మ్ is added to the adverbial words, [gaṇagaṇa] 'dingling' and [jhallu] 'shock', when followed by a finite verb form of [an-] 'to say.'

10.51 Iterative words of onomatopoetic types occur adverbially by optionally lengthening the final vowel, e.g.

గబగబా	[ga͜ba͜gabā]	'fast in walking'
జలజల లా	[jala jalā]	'dripping as water in showers'

నీళ్ళు సలసల లా కాగుతున్నాయి. 'The water is boiling with bubbles!

These words also occur as plural nouns with suffix [-lu]; however, these forms generally occur in derivative verbs by the addition of verb stem -ādu 'to sound, to act, to behave,' e.g.

గంట గణగణ లాడుతున్నది. 'The bell is jingling.'

ఆమె మొహం కళకళ లాడుతున్నది. 'Her face is shining.'

10. Vocabulary review:

Nouns

1. ఆస్పత్రి [ఆస్పత్రి-]	'hospital'
2. గుర్రం (గుర్రం- గుర్రాని-)	'horse'
3. చక్కెర (చక్కెర-)	'sugar'
4. జోరు (జోరు-)	'might'
5. తొందర (తొందర-)	'quickness'
6. దొంగ (దొంగ-)	'thief'
7. పాలు (పాల-)	'milk'
8. మబ్బు (మబ్బు-)	'cloud'
9. లోపల (లోపలి-)	'inside'
10. సారి (సారి-)	'number of times' (as in ఒకసారి 'once,' రెండుసార్లు 'twice' etc.)

Verb:

	past	fut.-hab.	neg.	
1. దూరు	దూర్-	దూరు-	దూర్-	'to creep, steal in'

Adverbs:

a)

1. అలా -/అల్లా-/ అట్లా-	'That way, in that manner'
2. అందం - గా	'beautifully'
3. ఇలా -/ఇల్లా -/ఇట్లా -	'This way, this manner'
4. ఎక్కువ - గా	'much, very much'
5. ఎలా -/ఎల్లా -/ఎట్లా -	'How, in what manner?'
6. కోల - గా	'elongated'
7. కొంచెం - గా	'slightly'

8. గుండ్రం – గా	'rounded'
9. చాలా	'very'
10. చిన్న – గా	'gently'
11. తిన్న – గా	'straight'
12. నెమ్మది – గా	'slowly'

b) Onomatopoetic type adverbs:

1. కళకళ	'shining, glittering'
2. కిలకిల	'giggling'
3. గణగణ	'ding dong'
4. గబగబ	'fast'
5. ఝల్లు	'shock' →
6. జలజలా	'dripping'
7. సలసలా	'boiling with bubbles'

Supplementary vocabulary: Adverbs of onomatopoetic type;

1) గటగట	'sound while drinking'
2) గనగన	'sound while burning'
3) దడదడ	'fast ~~laaking~~ of heart palpitation'
4) ధగధగ	'the manner of raging fire'
5) ఫకఫక	'sound while laughing loudly'

Exercise 37

1. He is walking slowly.
2. If you go straight this way, you will see the University.
3. In America cars are sold cheaply.
4. This book is costly.

5. That ball is round.

6. He is running fast to the railway station.

7. I can eat fast.

8. Oranges, which come in summer, are sweet; those that come in winter are sour.

9. The bell is ringing ding dong.

10. She is laughing (giggling).

11. He is laughing vociferously.

12. We went thumping when we heard her crying.

UNIT 11

Interjections, Particles, Connectives and Postfixes

11.1 Interjections.

11.11 There are a few words in modern standard Telugu which are used as exclamations and which do not belong to any word classes so far dealt with; e.g.

అయ్యో 'alas!' పాపం 'pity!' భేష్ 'excellent!

అమ్మో '(in fear)' అబ్బా 'auch' '(in pain)'

ఆహా 'ah' ' (excl. in wonder)

Model sentences

అయ్యో ఆయన చనిపోయారా. 'Alas! did he pass away!

ఓహో మీరా ? 'Oh! is it you?'

పాపం వాళ్ళ అబ్బాయి కారు కింద పడ్డాడు 'Pity! their son was run over by a car!

11.12 Certain forms of address can also be considered as interjections, e.g.

ఒరేయ్ 'you!' (informal in addressing male youngsters)

ఒసేయ్ 'you!' (informal, in addressing female youngsters)

11.2 Particles

11.21 ఆ [-ā], interrogative suffix: Any sentence of the statement model (see) can be changed into a question by adding [-ā] at the end; following [-i] or [-e], [-ā] becomes [-ǣ], written ఏ .

Model sentences

1.	Statement.		Question	
1.	అది	'that one' (neu. sg)	అదే?	'Is that it?'
2.	అది గిన్నె	'This is a cup.'	అది గిన్నె?	'Is this a cup?
3.	అది పుస్తకం	'That is a book.'	అది పుస్తకమా?	'Is that a book?'
4.	ఆయన వస్తున్నాడు	'He is coming.'	ఆయన వస్తున్నాడా?	'Is he coming?
5.	మీరు చెబితే వింటాడు	'If you tell he would listen.	మీరు చెబితే వింటాడా?	'Would he listen if you tell(him)?

11.22 a) -ఓ [-ō] 'either...or'. This is added at the end of any pair of words (nouns and adverbs), which stand in an 'either ... or' relationship, e.g.

మీరో నేనో వెళ్ళాలి . [mīr-ō nēn-ō] 'Either you or I should go.'

ఆయన ఇక్కడో అక్కడో ఉంటాడు . 'He is either here or there.'

' వాడు నెమ్మదిగానో తొందరగానో వస్తాడు'He will come either slow or fast.'

b) Following a question word or a verb form (finite or non-finite) it has a dubitative meaning, e.g.

దేవుడున్నాడో లేడో 'May be there is a god or not.'

-శాను. మిమ్మల్ని ఎక్కడో చూసినాను 'I have seen you somewhere.'

తెలిసో తెలియకో [telis(i)ō teliyak(a)ō]మాట్లాడాడు 'He spoke whether knowingly or unknowingly.'

c) [-ō]is added at the end of an interrogative sentence containing a question word (not of the type treated in 11.21) in indirect enquiry or quotation. ?

ఆయన ఎప్పుడు వస్తాడు? 'When will he come?'	ఆయన ఎప్పుడు వస్తాడో నాకు తెలియదు 'I do not know when he is coming.'

వారెవరు?	'Who is he?'	వారెవరో నాకు తెలిసింది	'I know who he is.'
మీ పేరేమిటి?	'What is your name?'	మీ పేరేమిటో నాకు చెప్పండి	'What is your name? Tell me.'

11.23 a) ఏ [-ē] emphatic, is added to any word except interjections and adjectives in the sense of 'only, alone, very, -self, after all, of course, etc.

అది నా పుస్తకం —	అదే నా పుస్తకం ,	'that very one is, my book'
	అది నా పుస్తకమే .	'that is, of course (certainly) my book'

నేను ఇంటికి నడచి వెళ్ళాను.	నేనే ఇంటికి నడచి వెళ్ళాను	'I alone went home walking'
	నేను ఇంటికే నడచి వెళ్ళాను	'I went home only by walking' (not by any any other means)

b) Following a long vowel [-ē] is [nē]. e.g.

నేను వస్తూ ఆయన్ను చూసాను .	నేను వస్తూనే ఆయన్ను చూసాను 'I saw him as I came along.'
వారు ఉపన్యాసం బాగా చెప్పారు.	వారు ఉపన్యాసం బాగానే చెప్పారు 'He gave the speech very well.'
ఆయన రాలేదు.	ఆయన రానే రాలేదు 'He never came (lit. He did not come for coming ever).
మీరు వెళ్ళగా ఆయన్ను పిలవండి.	మీరు వెళ్ళగానే ఆయన్ను పిలవండి 'You call him when you have gone.' (lit. you call him the very same time that you have gone)

-ఈ ఇల్లుకొండే మంచిది .   ఈ ఇల్లు కొండేస్తే మంచిది 'It will be nice if one would only buy this house.'

11.24-అండీ [-andī] is a particle of respect added to any utterance, while addressing ~~or informing~~ the second person, e.g.

ఏమండీ !	What Sir!
ఎక్కడికండీ వెళ్తున్నారు ?	Where to, Sir: you are going?
ఎక్కడికి వెళ్తున్నారండీ ?	Where to, are you going, Sir?

11.3 Connectives;

11.31 A coordinate relation between two words in Telugu is signified by lengthening short vowels ending such words, or adding [-nu] after word final long vowels, e.g.

వాళ్ళు వెండి గిన్నే (ginnē) కంచమూ కొన్నారు.	'They bought a silver cup and a plate.'
వాడూ నేనూ కలిసి ఊరికి వెళ్తాము .	'He and I together go to the village.'
తెలియకా తెలిసీ తెలియక ఏమో చెప్పాడు .	'He said with half-knowledge.(lit. knowingly and unknowingly he said something)
nū -nŭ రానూ పోనూ ఇండియాకు వెయ్యి డాలర్లు అవుతుంది .	'For going and coming to to India it will be a thousand dollars.'

In a few coordinate constructions only the vowel of the first word is lengthened, e.g.

అన్నాదమ్ములు 'elder and younger brothers'

అక్కా చెల్లెళ్ళు	'elder and youger sisters'
సీతా రాములు	'Sita and Rama'
తెలిసీ తెలియనిమాట	'having known, not known word' (half known word)
వచ్చీరాని తెలుగు	'coming and not coming Telugu' (half known Telugu)

11.32 a) గాని / కాని is used to connect two statement model clauses somewhat corresponding in function to the English 'but';

ఆయన వెళ్ళాడు గాని/కాని నేను వెళ్ళలేదు .	'He went but I did not go.'
తెలుగు చదవటం వచ్చు, కాని మాట్లాడటం రాదు	'(He) knows how to read Telugu, but not speak it.'

?

b) కనుక / గనుక 'because' కాబట్టి 'therefore'

నీకు డబ్బుంది గనుక దిగులు లేదు ,	'Because you have money there is worry.'
నీవు చిన్నవాడివి కాబట్టి నామాట వినాలి .	'You are younger, therefore you must listen to my words'

c) ani, the past participle meaning 'having said so' The past participle of [an-] 'to say' is used to connect a quotation with the main clause in direct and indirect narration: e.g.

ఆయన వస్తానని చెప్పాడు (వస్తాను+అని)	'He said, he would come.'
రైలు ఎన్ని గంటలకు పోతుంది అని ఆయన నన్ను అడిగారు; నేను నాకు తెలియదు అని చెప్పాను .	'He asked me, "at what time the train will leave?" I said I do not know.'

11.4 Post-fixes are primarily certain noun stems, which occur mainly after the oblique forms of other noun words in the same way that case suffixes occur. But they are different from case suffixes in that most of them have oblique stems followed by certain case suffixes. In other words, a noun oblique plus a post-fix is equivalent to a noun oblique plus a case suffix; but a noun oblique plus a post-fix oblique plus a case suffix is equivalent to a noun, plus noun, plus a case suffix, of which the first noun functions as an attribute to the other noun.

Model sentences:

a)

1. ఆయన ఇప్పుడే లోపలికి వెళ్ళాడు. 'He has just now gone inside.'
2. పక్షి పైకి ఎగిరి పోయింది. 'The bird has flown up and away.'
3. ఇప్పుడు రావడానికి నా వల్లకాదు. 'Now my coming is not possible.'
4. వాడు మీదికి చూసాడు, 'He looked up.'
5. నేను కిందికి దూకాను. 'I jumped down.'
6. బయట వాన కురుస్తున్నది. 'It is raining outside.'

The underlined words in the above sentences can be called nouns since there is a stem and a case suffix in every one of them.

In the following sentences the same forms occur in a post-noun position with more or less the meaning of case suffixes.

b)

1. ఆయన ఇప్పుడే ఇంటిలోపలికి వెళ్ళాడు, 'He just now gone inside the house.'
2. పక్షి చెట్టుపైకి ఎగిరి పోయింది. 'The bird has flown up to the tree.'

3.ఈ పని చేయటం నా వల్లకాదు .	'It is not possible for me to do this work.'
4.వాడు కొండ మీదికి చూసాడు .	'He looked up the hill.'
5.నేను గోడ కిందికి దూకాను .	'I jumped down the wall.'
6.ఊరి బయట వాన కురుస్తున్నది	'It is raining outside the town.

In the above sentences the underlined words occur as postfixes occurring after nouns followed by case suffixes, but themselves doing the function of case suffixes. It may be also noted that post positional words which function like nouns occur only in the singular.

There are also others, like [kōsam]'for the sake of, for'; [cēta]' by means of'[tō]'with'; [kaṇṭe]'compared to', which look like post positions, but they may more reasonably be considered as case suffixes along with the others dealt with in 5.3 .

Model Sentences:

1.మీ కోసం ఎదురు చూస్తున్నాను .	'I am waiting for you.'
2.డబ్బు కోసం ఎందుకు ఇంత బాధ .	'Why so much worry for the sake of money?'
3.వాడి చేత ఈ పని చేయిస్తాను .	'I get the work done by him.'
4.నాతో మీకేమి పని .	'What business is there for you with me.'
5.నాకంటే మీరు పెద్ద .	'Compared to me you are big.'
6.చేయటం కంటే చెప్పటం సులభం .	'Compared to doing (the work) instruction is easier.'

Vocabulary review:

Noun

సులభం (సులభం- సులభాని-) 'easy'

Verb

దూకు దూక్- దూకు- దూక్- 'to jump'

Post-fixes

1. కోసం	'for, for my sake'
2. కంటే	'as compared to me' (= than)
3. కింద	'below, down'
4. చేత	'by, by means of '
5. తో	'with'
6. పై	'up, above'
7. బయట	'outside'
8. మీద	'upon, on'
9. లోపల	'inside'
10. వల్ల	'be able'

Supplementary vocabulary

Nouns

1. గొడ్డలి (గొడ్డలి-)	'axe'
2. తేడ [tǣḍa] (తేడ-)	'difference'
3. దేశం (దేశం- దేశాని-)	'country'
4. పార్కు (పార్కు-)	'park'
5. పీనాసి (పీనాసి-)	'miser'

6. బడి (బడి), / స్కూలు (స్కూలు-)	'school'
7. బరువు (బరువు-)	'weight'
8. మందు (మందు-)	'medicine'
9. వంకాయ (వంకాయ-)	'brinjal, egg plant'

Exercise 38

Translate the following into Telugu:

1. Is your father coming tonight from Guntur?
2. Is he your boy?
3. If you come to our town would you stay in our house?
4. Did you carry this weight alone?
5. Can your wife cook well?
6. Have you seen all the parks in this country?
7. Are brinjals available in America?
8. Has your daughter returned from school?
9. Did you bring medicine from the hospital?
10. Will you go to India the coming year?
11. That very person is my husband?
12. For this book alone I paid (= gave) twenty rupees.
13. I will come only with you.
14. He will certainly come fast.

Exercise 39

Translate the following into Telugu:

a)

1. He and I studied together (= read ourselves having met).

2. There is a difference of ten years between you and I. (= to to you and to me)

3. I know that you went to America and also returned.

4. Give me a pen and a paper.

b)

1. Either you or I should give money.

2. Her father met meeeither yesterday or day before.

3. I do not know whether this mango sweet or sour.

c)

1. You said that he would come to our house today.

2. That gentleman said that he will give my money tomorrow.

3. I wrote a letter to him that I would go there tomorrow.

4. We invited them saying,"You should come for dinner tomorrow."

5. He asked me, "what time is it now."

6. He told me, "Don't smoke cigarettes."

7. Since he is my younger brother I asked him to do this work.

8. Since I have been (= am) studying Telugu for (= from) two years I can write well in Telugu.

9. He is a wealthy (= a man who has money) man but a miser.

10. You're intelligent, but you don't work well.

Exercise 40

Translate the following into Telugu using appropriate postfixes for the underlined words.

1. He looks stouter than I (= compared to me)

2. I brought mangoes for the children.

3. He got the work done by (= through) me.
4. He felled the tree with an axe.
5. I brought only five dollars with me.
6. With whom are you talking?
7. He is seated (= is sitting) on the chair.
8. He went into his room.
9. When the rain stopped we came outside the house.
10. He fell from above the tree.

PART III

READINGS IN MODERN TELUGU

సంభాషణ

శర్మా రామారావూ రోడ్డుమీద కలుసుకొంటారు

శర్మ: నమస్కారమండీ రామారావు గారు

రా: నమస్కారమండి శర్మగారూ కులాసా?

శర్మ: మీ దయ వల్ల

రా: ఎక్కడికి ప్రయాణం?

శర్మ: స్టేషనుకు వెళ్ళాలి.

రా: ఏం విశేషం?

శర్మ: ఏమీ లేదు. మా స్నేహితుడు మెయిలుకు వస్తున్నాడు.

రా: ఓహో! ఎక్కణ్ణుంచి?

శర్మ: మద్రాసునుంచి వస్తున్నాడు.

రా: అయితే పదండి, టైం అయింది.

శర్మ: సరే, మంచిది, వస్తా.

రా: మంచిదండీ, ఉంటాను.

సంభాషణ

మార్కెట్టు: పండ్ల దుకాణం
శర్మ – అంగడివాడు

శర్మ: ఏమయ్యా మామిడి పండ్లు ఎలా ఇస్తావ్?

అం: ఏరకం బాబు?

శ: ఇదుగో, ఇవి

అం: అవి రూపాయికి మూడు. డజను నాలుగు రూపాయిలు.

శ: ఈ రకమయితే?

అం: అవి కాస్త పాత బాబూ. డజను మూడు రూపాయిలే.

శ: మరి, ఈ రకం?

అం: అది అన్నిటికంటె మంచిరకం బాబూ. డజను అయిదు రూపాయిలు.

శ: అయితే ఏరకం రుచిగా ఉంటుంది, చెప్పు?

అం: బాబూ, డబ్బుకొద్దీ రుచి. ఆ అయిదు రూపాయిల రకమే తీయగుంది.

శ: సరే నాలుగు డజన్లు కావాలి. ఇదుగో డబ్బు.

సంభాషణ

రామారావు – గోపాలం

గో. రావుగారూ. ఈ సెలవులో మేము న్యూయార్కు వెళ్తున్నాం. మీరు కూడా వస్తే బాగుంటుంది.

రా. బాగుంటుంది. వస్తే ఎన్నాళ్ళు ఉంటారు?

గో. వెళ్ళడానికి రావడానికే పన్నెండు రోజులు పడుతుంది. మరి, అక్కడ వారం రోజులయినా ఉండకపోతే ఎలా చెప్పండి?

రా. అయితే ఎలా వెళ్ళటం?

గో. మా కారులోనే పోదాం. అలాకలిసిపోతే ఖర్చు తగ్గుతుంది.

రా. తగ్గుతుంది గాని, కారు దోవలో చెడిపోతే ఏం చేస్తారు?

గో. ఫరవాలేదు లెండి. ఏమీ చెడిపోదు.

రా. అయితే మేంగూడా వస్తాం. సుమారు ఖర్చు ఎంత అవుతుంది చెప్పండి —ఒక్కొక్కరికి.

గో. ఎక్కువుండదండీ. పోనూ రానూ ఒక్కొక్కరికి వంద డాలర్లవుతుందనుకుంటాను.

రా. అయితే ఫరవాలేదు. ఎప్పుడు బయల్దేరుదాం.

గో. ఎల్లుండే.

సంభాషణ

రామారావుగారింటికి శర్మ, స్నేహితుడు గంగాధరంతో వస్తాడు

శః తలుపుకొడుతూ రామారావ్‌గారూ.

నౌకరుః ఎవరండీ అక్కడ?

శః నేనే. రామారావుగారు ఇంట్లో ఉన్నారా?

నౌః ఉన్నారండి. రాండి, కూర్చోండి.

రాః ఓహో. శర్మగారా.

శః వీరు మా స్నేహితుడండి, గంగాధరం.

రాః ఓహో. అలానా? వీరేనా నిన్న మద్రాసునుంచి వస్తారని చెప్పారు?

గంః అవునండి, నేనే.

రాః నౌకరుతో ఒరేయ్. మూడు కప్పులు కాఫీ తీసుకురా.

నౌః సరేనండి.

రాః మీరేం చేస్తున్నారు? ఉద్యోగమా? చదువా?

గంః ఉద్యోగం ఏమీ లేదండి. బాలనీలో రిసర్చి చేస్తున్నాను. ఏదో మా స్నేహి
తుణ్ణి చూసిపోదామని వచ్చాను.

రాః అలానా.

ప్లాట్‌ఫారంమీద జనం కిటకిటలాడుతూ ఉన్నారు. నేను ముప్పై నల్పై గజాలదూరాన ఉన్నప్పుడే రైలు కూసింది. గబగబా పరిగెత్తి అందుకొని ఇంటర్ క్లాస్‌పెట్టెలో కూర్చున్నాను. రైలు కదులుతూ ఉండగా ఇంకొక పెద్దమనిషి వచ్చి ఎక్కాడు. ఆయన స్ఫురద్రూపి. ఖద్దరు కట్టుకొన్నాడు. ఆయన్ను చూస్తే మనకు కలిగే భావాలు ఏమిటి, అంటే—ఆయన చాలా పెద్దమనిషి అనీ, రెండోది ఆయన బాగా చదువుకొన్నవాడు అనీ.

కూర్చొని కిటికీనుంచి బయటికి చూశాడు. —లోపల ఏమీ చూడ వలసింది లేనట్టుగా. చేతులోంచి సిగరుపాకెట్టూ సొప్పెట్టె తీసి తనకు దగ్గరగా పెట్టుకొని మళ్ళీ కిటికీలోనుంచి చూస్తూ కూర్చున్నాడు.

బుచ్చిబాబు. మూడుకోతులు. అపర్ణ ప్రచురణ, విజయవాడ-2, 1959.
పుట 5.

ఏదో అవసరమున్నప్పుడు తప్ప మనకి యీ రోజుల్లో స్నేహితులు జ్ఞప్తికి రారనుకుంటా. ఆ మధ్య అనుకోకుండా బెంగుళూరు ప్రయాణం తగిలింది. స్నేహితుడు మోహన్ బాబుకి స్టేషన్‌కొచ్చి కలుసుకోవల్సిందని టెలిగ్రామిచ్చి బైలుదేరాను.

సుఖాన్ని పంచుకొన్న స్నేహితులపైకంటె, బాధను పంచుకొన్న స్నేహితుల పట్ల వాటితో కూడుకొన్న ఒక ప్రత్యేకమైన అభిమానం వుంటుందనుకుంటాను.

మహాత్ముడు అస్తమించిన రోజులవి. ఆ వార్త విన్న తర్వాత వారం రోజులు నేనూ, మోహన్‌బాబు సరిగ్గా భోజనం చెయ్య లేదు.

మూడుకోతుల ప్రతిమ ఆ రోజుల్లోనే ప్రచారమైంది. ఒక కోతి చెవులు, రెండోది కళ్ళు, మూడోది నోరూ మూసుకుని వుండే యీ కోతుల ప్రతిమను మహాత్ముడు తనదగ్గర వుంచుకొనేవాడు.

ఆంధ్ర సచిత్ర వార పత్రిక.

వారం రోజులనుంచీ పోలీసులు ఊరంతా గస్తీ తిరుగుతున్నారు. దొంగతనాలు కొంతవరకు తగ్గాయిగాని, పూర్తిగా జరగటం లేదు అని చెప్పటానికి వీలులేదు....చిమ్మచీకటిలో నడుస్తున్నాడు రామస్వామి. కానిస్టేబులుగా మూడు సంవత్సరాల సర్వీసే అయినా అతను ఎంతో ధైర్యం కలవాడు. న్యాయంకోసం పోరాడటానికి అతను ఎప్పుడూ వెనుకంజ వేయలేదు. లంచాల మాట అంటే అతనికి బొత్తిగా గిట్టదు. ముక్కుకు సూటిగా పోతే కాస్త ఆలస్యంగా నయినా తన సామర్థ్యాన్ని అధికారులు గ్రహిస్తారు అనే ఆశ అతన్ని వదల లేదు. చిన్నతనంనుంచీ అతను జీవితాన్ని ధర్మమార్గంలోనే గడపటానికి బాగా అలవాటు పడ్డాడు. ఈ ఉద్యోగంలో ప్రవేశించినప్పటినుంచి అతను ఉదరపోషణకు తోడుగా దేశానికీ ప్రజలకూ కొంతసేవకూడా చేయగలుగుతున్నాను అనే సంతృప్తిని కూడా అనుభవించగలుగుతున్నాడు.

అల్పజీవి. రాచకొండ విశ్వనాథశాస్త్రి. సౌధసాహితి, విశాఖపట్నం, పుట 63.

ఆఫీసు వెలుపల టీ దుకాణం ప్రొప్రయిటరు ఎర్రగళ్ళ లుంగీ కట్టుకొని, బీడీ కాలుస్తూ టీ కలుపుతున్నాడు. ఉడిపి హోటేల్ ముందు ఎప్పుడూ చూడని కార్ల బారు లేగింది. ప్రేమ సినిమాకి అందర్నీ పూర్ణాకి రమ్మని లౌడ్‌స్పీకర్స్ ఆహ్వానిస్తున్నాయి. ముగ్గురు పిల్లలూ, ఇద్దరు పెద్ద వాళ్ళూ ఐస్‌ఫ్రూట్ తింటున్నారు. ఒక పిల్లడి మంచు ముక్క మన్నులో పడింది. సైకిల్ మీంచి ఒకడు పడబోయి పడలేదు. సిల్కుసూటు వేసుకున్న సప్లయ్ ఆఫీసు గుమాస్తా కోనాకి కాండ్రించి ఉమ్మేడు. కిళ్లీ దుకాణం దగ్గర నిల్చున్న ఆసామీ కాణీ వేద్దామా అర్ధణా వేద్దామా అని అరనిముషం ఆలోచించి ముష్టివాడికి అర్ధణా వేసేడు కానీ కసపస. రాత్రి వేళ కనిపించే సిల్కు జాకెట్టు పిల్ల లైట్ హౌస్ వైపుకి సాయంకాలమే పయనం సాగించింది. సందు చివర్న రిక్షా పడిపోయింది. దెబ్బ తగిలిన రిక్షావాడికి దెబ్బ తగలని పెద్దమనిషి డబ్బులివ్వకుండా వెళ్ళిపోయాడు. బండీలో కూర్చున్న బెంగాలీ పిల్లవైపు కిరాణా కొట్టు దగ్గర కూర్చున్న ఒడ్డిమంగలి నిగావేసి చూసేడు. బెంగాలీ పిల్ల కిళ్లీ నములుతూ షాపులోవున్న రిబ్బన్లవైపు చూస్తోంది. భారతీ వాచకాలు ఎక్కడండీ దొరుకుతాయి అని పదహారేళ్ళ అమ్మాయి ఫస్టుఫారం తెలుగు పుస్తకం గురించి ఇంకొకర్ని అడుగుతోంది. ఒక్క కాణీ ఇప్పించు నాయనా అని షర్టు లేని ముష్టివాడు పాన్ వేసుకొన్న సంగీతం మాష్టర్ని అడిగేడు. ఒక రూపాయుంటే ఇద్దూ బావా అని నీలి రవిక వేసుకొన్న వెలయాలు బొమ్మల షర్టు వేసుకొన్న విటకాణ్ణి సందుమలుపులో అడిగింది. ముందు నాకో అర్ధరూపాయుంటే ఇయ్యవే అని అతగాడు అర్జంటుగా అడిగేడు ఆమెని. జన బాహుళ్యాన్ని పక్కకి తప్పుకోమని జట్కావాడు హెచ్చరిస్తున్నాడు.

పెంకుటిల్లు. కొమ్మూరి వేణుగోపాలరావు. దేశికవితామండలి, విజయవాడ-2, 1957. పుట 1.

నాలుగురోడ్లు కలిసే చోటుకు కొంచెం ఇవతలగా ఎడంవైపు సందులో— ఒక పెద్ద ఇల్లు వుంది. ఆ సందులో మొదటి ఇల్లు అదే, పెంకుటిల్లు. ఇంటి ముందు భాగంలో ఖాళీప్రదేశం. చాలా విశాలమైన ప్రదేశం. మధ్య — బయట రోడ్డుమీద నుంచి లోపల ఇంట్లోకి పోయేందుకు చిన్నదారి ఏర్పాటు చేయబడి వుంది. ఆ దారికి అటూ ఇటూ వున్న విశాలమైన ప్రదేశంలో ప్రస్తుతం చెట్టూ చేమా ఏదీ లేదు. పైపెచ్చు పరిశుభ్రం చేయబడి కూడా లేదు. నానా చెత్తా చెదారం, పనికి రాని సామాను చెల్లా చెదరుగా వుండి ఓ విధమైన అసహ్యాన్ని కలుగ చేస్తాయి.

ఆ పెద్ద పెంకుటిల్లు కూడా అలాగే వుంది. దాన్ని బాగుచేద్దామని గాని, శుభ్రంగా వుంచుదామనిగాని, ఎవరికీ ఆలోచన వున్నట్లు కనబడదు. పైకప్పు సరిగ్గా లేదు. వాన కురిస్తే నీరంతా ఇంట్లోనే వుంటుంది. గోడలకు సున్నం పూసి ఎన్ని సంవత్సరాలు గడిచిందో. చాలా గాలివానల్ని చూసిన ఆ ఇల్లు ఇంకో రెండు పెనుతుఫానులు వస్తే నామరూపాలు లేకుండా సమసి పోవచ్చు.

ఆంధ్ర సచిత్ర వార పత్రిక. 1-4-61. వేమూరి సుబ్రహ్మణ్యం. ఉదర పోషణ. పుట16.

పదో నెంబరు సిటీబస్సు యూనివర్శిటీ దగ్గిర ఆగింది. అది అంతటితో సరి. మళ్ళీ తిరిగి వెనక్కి పోతుంది. ఉదయం ఎనిమిది గంటలు అవుతోంది. అందుచేతనే అందులోంచి ఎక్కువమంది దిగేశారు. దిగిన వాళ్ళలో, ఇద్దరు విద్యార్థులు అక్కడే ఉన్న కాఫీ హోటలులోకి వెళ్ళారు. ఇంకో ఇద్దరు విద్యార్థులు క్యాంటీన్‌లో కాఫీ బాగుంటుందిరా అనుకొంటూ గేటులోంచి లోపలికి వెళ్ళారు. ఒక విద్యార్థిని మటుకు చకచకా అందరికంటె ముందుగానే గేటులోంచి వెళ్ళింది. ఇక మిగిలిన ఒక నడివయస్కుడు అటు యూనివర్శిటీలోకి కాకుండా, ఇటు కాఫీ హోటలులోకీ కాక సరాసరి బయలుదేరాడు. రెండు ఫర్లాంగులునడిచి ఒక కొత్తగా కట్టిన డాబా ముందు నిలబడి దుర్గయ్యగారూ అని కేక వేశాడు.

లోపలినుంచి ఒక ఆరేళ్ళ పిల్ల బయటికొచ్చి నాన్నగారు జపంచేసుకొంటున్నారు. కూర్చోండి అని చెప్పి లోపలికెళ్ళింది. ఆయన వరండాలో ఉన్న నాలుగు కుర్చీల్లో ఒకదాంట్లో కూర్చున్నాడు. వరండాలోంచి ఎదురుగా సముద్రం కనబడుతోంది. అప్పుడు ఒకటి రెండు పడవలు సముద్రంలోకి బయలుదేరినయ్. దుర్గయ్యగారు ఊరికి దూరమయినా చక్కటి చోటుచూసి మరీ ఇల్లు కట్టుకొన్నారు. పొద్దున లేవగానే మునిసిపాలిటీ లారీలు, సిటీ బస్సులు కాకుండా ప్రశాంతంగావున్న సముద్రం, సూర్యోదయం కనిపిస్తుంది. సిటీగా మారిపోతున్న యీ విశాఖపట్నంలో ఇంతకంటే ఏం కావాలి? అని మనస్సులో అనుకొన్నాడు. ఇంతలో డాబా ముందున్న మొక్కలమీద ఆయన కళ్ళు పడినయ్. మెల్లిగా కుర్చీలోంచి లేచి ఒక్కొక్క మొక్కనే చూస్తూ మెల్లిగా తిరుగుతున్నాడు.

ఇంతలో దుర్గయ్యగారు లోపలినుంచి వచ్చాడు. వస్తూనే నమస్కారం కోదండ రామయ్యగారూ. ఎంత సేపయింది వచ్చి? అన్నాడు. దుర్గయ్య ఎర్రగా, బొద్దుగా, పొట్టిగా బట్టతలతో పదిమందిలోవున్నా ఓ ప్రత్యేకమైన మనిషిగా కనబడేటట్టుంటాడు.

గురజాడ అప్పారావు: "మీపేరేమిటి?" కథామంజరి. పేజీలు 52, 53

దేవుడు చేసిన మనుష్యుల్లారా, మనుష్యులు చేసిన దేవుళ్లారా
మీపేరేమిటి?

మా స్థానానికి ఎనిమిది మైళ్ల దూరంలో రామగిరి అని ఒక విష్ణుక్షేత్రం గలదు. దాని వర్ణన మరి ఒకమాటు చేస్తాను. ఇప్పటి మట్టుకు మీకు తెలియవలసిన దేమంటే: అక్కడి విష్ణుక్షేత్రం ఆధునికం. అవూరి నల్లకొండల నడుమను శిథిలమైన బౌద్ధకట్టడములు కలవు. అక్కడ వారు వాటిని పాండవుల పంచలంటారు. ఈ దేశంలో పాండవులు వుండని గుహలూ, సీతమ్మవారు స్నానమాడని గుంటలూ లేవు.

ఒక పెద్ద గుహలోనున్న బౌద్ధవిగ్రహమును శివుడని, దాని ప్రక్కనున్న దేవీ విగ్రహమును గౌరి అని భావించి జంగాలు పూజచేస్తున్నారు.

ఉండగా ఉండగా కొన్నాళ్లకి ఒక దొర గుమాస్తాలతోను బిళ్లబంట్రోతులతోను వచ్చి మెట్ల పడమటనున్న ముదరమామిడితోటలో కాంపు జమాయించాడు. మరిన్ని వందలకొలది కూలీలను కూర్చి కొండలమధ్య నున్న దిబ్బలు త్రవ్వించడం ఆరంభించాడు. ధనంకోసం త్రవ్వుతున్నాడని అక్కడివాళ్లంతా అనుకున్నారు. కాని విరిగిన ప్రతిమలూ, చిలుగు చెక్కినరాళ్లూ, పాడుకు పోయిన పాతకుండలూ మండలూ బళ్లమీద వేసికి ధనంకంటేనూ మరీ ఎక్కువ భద్రంగా పేర్చిపేర్చాడు. ఇవి : చూచుటకే మేం వెళ్లాం.

మేం అవూరు వెళ్లేసరికి, జంగాలు పూజచేసే పాలరాతి బుద్ధప్రతిమను గూర్చి వూరంతా కోలాహలంగా వుండెను. ఆ బొమ్మ మేం చూశాం, బహు సొగసైనది. ఇంత తీర్చిన చిత్రము గాంధార దేశంవైపు తప్ప మరొక్కటి దొరకదని వాళ్లమేనేజరు చెప్పారు. ఆ దొరగారు దానిమీద కన్ను వేసి ఇస్తారా? అని అడగగా, శైవులూ పెద్దలు ప్రాణములు నయినా యిత్తుముగాని, దానిని యివ్వజాలము అనిరి. దొర గారు నలుగురిలో సాయిలాపాయిలాగా తిరిగేవారు గనుక మర్యాదగా జవాబు చెప్పారు. మరివకరైతే, కథ చాలా దూరం వెళ్లివుండును. దొరగారు అంతటితో ఆ ప్రయత్నం మానుకున్నారు.

ఇలావుండగా ఒకనాడి రాత్రి పూజచేసే జంగం శరభయ్య ఆ ప్రతిమను పెగిల్చి, కొనిపోయి, దొరగారికి రెండు వందలకి అమ్మబోయాడు. దొంగతనంగా తెస్తివి, పుచ్చుకోజాలను అని దొర తనకు మాటరాకుండ నుండగలందులకు వూరి పెద్దలకు కబురుపెట్టాడు. ఏమిటి, దొరబుద్ధి దక్కునా అని శరభయ్య కొంత ఆశ్చర్యపడి కొంచం తనుబాటు కాగానే, మెట్లవైపు పరుగుపుచ్చుకున్నాడు. నాటికి నేటికీ మరి శీకరు లేదు.

విశ్వనాథ సత్యనారాయణ. ఏమి సంబంధము? కథామంజరి. దక్షిణ భారత పుస్తకసంస్థ, మద్రాసు, 1957. పుటలు 1,2.

అప్పటికి నాకు పదహారేండ్లో, పదిహేడేండ్లో, నాకు సరిగా జ్ఞాపకం లేదు. ఏదో బంధువుల యింట్లో పెళ్లికి వెళ్లాం ఒక ఊరు. మేము మగ పెళ్లి వారము. ఒక యిల్లు విడిదికి యిచ్చారు. ఆ యింటివాళ్లు వాళ్ళయింట్లో కొంతమేర సర్దుకొని తక్కినభాగం విడిదికి వదలి పెట్టారు. కాని అది పల్లెటూరు. అయిదు రోజుల పెండ్లి. పెళ్ళివారింటికి ఆ యింటివారుకూడ రెండుపూటలు భోజనానికి. రెండురోజులు గడిచేటప్పటికి వాళ్ళూ, వీళ్ళూ కలిసి చనువుగా ఉంటున్నారు. మూడవ రోజున మధ్యాహ్నం అనుకుంటాను, నేను చావట్లో పడుకొన్నాను. ఆ యింటాయన చనిపోయాడు. ఆయన భార్య, కూతురు ఆయింట్లో ఉంటున్నారు. మగపిల్లలున్నారు. వాళ్లు చదువుకోటానికి వెళ్లారో యేమో? ఊళ్ళో లేరు. ఈ రెండు రోజులబట్టీ నేనెవ్వరో వాళ్ళకు తెలుసు. నేను చదువు కొంటున్నానని, మాది అన్నోదకాలకు లోపంలేని సంసారమని ఆవిడకి తెలిసింది. నేను కొంచెం తెలుగులలో పరిచయం చేయటం, కంఠమెత్తి పద్యం శ్రావ్యంగా చదవటం అప్పటికే ఉంది. సామాన్యంగా మన యిళ్ళల్లో ఆడవాళ్లు భర్తలు పోయిన తర్వాత భారతమో, భాగవతమో, భక్తవిజయమో, ఇల్లాంటి గ్రంథాలు చదువుకుంటూ కాలక్షేపం చెయ్యటం సహజమే. ఆవిడకూడా అటువంటిదే. అందుచేత నేను తెలుగు పుస్తకాలతో పరిచయం కలవాణ్ణి అని తెలియటం మూలంగా నేనంటే ఈ రెండు రోజుల్లో కొంచె మక్కువగా ఉంది.

ఆవిడ కూతురు అప్పటికి పదేండ్ల పిల్ల. కాని పొడుగరి. చిదిమిదీపం పెట్టవచ్చు. తల్లి చాలా భారీ మనిషి. ఆ అమ్మాయి కూడా పెద్దదైతే తల్లి యంతటిది ఔతుంది లాగా ఉంది. పుష్టి గల పిల్ల. చేతులు పొట్లాలల్లే ఉన్నవి. ఆ మొగములోని అందము చెప్పటానికి వీలులేదు. పెద్ద కళ్లు, గుబురుగా పెరిగిన నల్లని కనుబొమలు. భగవంతుడు సౌందర్యం అంటే ఇట్లా ఉండాలి అని చేసి చూపినట్లుగా ఉంది ఆమె మొగం. ఆపిల్ల నవ్వుతుంటే ఇప్పుడు తలుచుకుంటే అప్పుడు నేనెంత ఉవ్విళ్లూరానో తెలుస్తోంది. కాని ఆ పిల్లను చూచి నేనెంత సంతోషించానో మనస్సులో అంత దిగులూ పడ్డాను. మా నాయనగారు నాకు పదియవయేటనే పెండ్లి చేశారు.

శ్రీరంగ శ్రీనివాసరావు. ఒక్కల . చరమరాత్రి. గుప్తా బ్రదర్సు, విశాఖపట్నం, 1957. పుటలు 109-113.

ఒక్కల, ఒకకల, ఓకల, నిన్నరాత్రి నేను కన్న ఒకకల. మొగాళ్ళు కలలు మాత్రమే కంటారు. ఆడవాళ్ళు పిల్లల్ని కనగలరు. ఇది ప్రారంభం, విష్కంభం.

అసలు కల కథ...ఎక్కడో పోతున్నాను. టైమ్ కాలం లేదు. స్థలం కూడా లేదు. కలని కథగా రాయాలన్నా ఫిల్ముగా తీయాలన్నా ఎక్కడ ప్రారంభించాలో ఎక్కడ ముగించాలో తెలియదు.

ఎక్కడ జరిగిందో తెలియదు. ఏం జరిగిందో తెలియదు. అయినా ఎక్కడో ఏమిటో చెప్పడానికి ప్రయత్నిస్తాను.

మీరు వెలుగులోనో చీకట్లోనో మేడమెట్లు ఎన్నోసార్లు ఎక్కేవుంటారు. ఎన్నో కొన్ని సార్లు దిగేవుంటారు. నాకలలో నేను చేసిన పనికూడా అదే. కాని- అదుగో అక్కడే వుంది. ఈ మెట్లు ఎక్కుతున్నానో దిగుతున్నానో తెలియదు. వెలుగో చీకటో తెలియదు. నాకలని మాటల్లో మళ్ళా చెప్పటానికి ఎందుకు కష్టపడుతున్నానో ఇప్పటికి మీకు తెలిసిందను కుంటాను.

ఇంకో చిక్కుకూడా వుంది ఇందులో. ఈ యెక్కడం దిగడం నేనొక్కణ్ణే కాదు. నాతో బాటు మరోమనిషి కూడా నాకన్న ముందుగా, నాకు- దారి చూపిస్తూగా కాదు కాదు, నా వెనక కాలు నేను తీసిన దానినే నేను దిగి పోతూవుంటే నాతోపాటు దిగిపోతూ, నేను మెట్లు యెక్కుతూవుంటే నాతో బాటు ఎక్కుతూ.

మునిమాణిక్యం నరసింహారావు. సంవత్సరాది తీర్మానాలు. *వినోద వ్యాసములు.* కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు, రాజమండ్రి 1955. పుటలు 1-18.

సంవత్సరాదినాడు మేహాకాన్ని కొత్త తీర్మానాలు చేసుకొని, వాటిని అనుసరించి జీవితాన్ని కొత్త పోకడలో నడపాలనీ, కొత్త పంథాలలోకి తిప్పాలనీ నిశ్చయించుకొన్నాను.

గడచిన జీవితంలో జరిగిన లోటు పాట్లను గుర్తించుకొని, భావి జీవితం సౌందర్యమయం, సౌభాగ్యవహం కావడానికి ఎట్టి మార్పులు అవసరమో ఆలోచించుకొందాం అనుకొన్నాను.

గడచిన జీవితం ఆలోచిస్తే భార్యా భర్తలమైన మేము తరుచుగా పోట్లాడుకోటమే పెద్ద లోటుగా కనిపించింది.

ఈ పోట్లాటలు ఎందు కొస్తున్నవీ = ఎందుకు వస్తున్నాయి అని ప్రశ్నించుకొన్నాను. ఎంత ఆలోచించినా మేము రోజూ ఎందుకు పోట్లాడు కొంటున్నామో తేలలేదు. అమెరికా స్వాతంత్ర్య యుద్ధానికి పదకొండు కారణాలున్నవి. అన్నీ నాకు కంఠతా వచ్చు. కాని మా పోట్లాటలకు ఒక్క కారణం కూడా నాకు తోచలేదు.

భార్య కాపరానికి వచ్చిన తరువాత మొదట్లో భర్త మాట్లాడుతూ ఉంటే భార్య ఆనందంగా వింటుంది. ఆ తరువాత భార్య మాట్లాడుతూ ఉంటే భర్త సంతోషంగా వింటాడు. మరికొంత కాలానికి భార్యా భర్తలు మాట్లాడుతూ ఉంటే వాడకట్టు వాళ్ళు అంతా వింటారు. ఇది అందరి అనుభవంలోని విషయమే. ఇంత విశ్వజనీన విషయాన్ని గురించి శాస్త్రజ్ఞులు వ్రాయలేదు, పరిశీలన చెయ్యలేదు.

ఉప్పల లక్ష్మీనారాయణ. [illegible]. [illegible], హైదరాబాదు-2, 1957.

సవినయం

పుటలు 1,2

వాడుకభాషలో పుస్తకం వ్రాయడానికి నాకిది మొదటి ప్రయత్నం. నాటికి చూసిన గ్రంథాలు కూడా లేవు. సంస్కృతభాషాపాండిత్యంగాని తెలుగు వ్యాకరణంలో పరిచయంగాని వాడుకభాషలో గ్రంథములు వ్రాయడానికి అవసరం లేకపోవచ్చు. [illegible] తెలుగుభాష రాయడానికి సంస్కృతభాషలో సంబంధంలేని పద్ధతి వారిలో [illegible]. తెలుగు సంస్కృతపదాలతోటి యిప్పు డాంగ్లభాషా పదాలతోటి తెలుగుభాషయొక్క [illegible] మాట్లాడ్తారు. ఈ భావాలను కలిపి దేశీ అచ్చతెలుగుమాటలున్నా సంస్కృతపదమనగానే [illegible] మాట అనుకు లేకపోవడం మామూలా అయింది. అందువల్ల పచ్చని తెలుగుమాటలన్నీ మనాలుపడి భాషలో సౌందర్యం తక్కువయింది. తెలియజేయడమను తెలుగుభాషయొక్క [illegible] యీ గ్రంథం వ్రాయడానికి ప్రయత్నం చేశాను.

విద్యార్థులూ సంఘమూ క్రియాచరణమందుంటా మన మాతృభాషలోనూ వాస్తవ భాషలోనూ అభిమానమూ లేవు. ఒకోసారి మాతృభాషం మరింత [illegible] వ్రాయడం అవసరమయింది. వ్యక్తిగతమైన మాటలను చెప్పడానికి వ్రాయడం చదవడం [illegible] వ్యక్తిగతమైన మాటల వాడుకవల్ల వారిలో వాడుకభాష చదువుతూ ఆనందం కలుగుతుంది. తెలుగుభాషను నోటి మాటలుగా మార్చి చదవడానికి [illegible] మాతృభాష వాడుకభాష పదములో చొప్పగా వాడబడే పద ఉంటుంది. మాతృభాష [illegible] గాని చదువరు ప్రాంతీయ వాడుకభాషలో కూడి ఉచ్చరించగాని లేకపోతే తెలియదు. ఈ మొదటి ప్రయత్నం ఇంకా కొన్ని ముద్రించబోయేవాటి మరి కొన్ని గ్రంథాలు వ్రాయబడిన దారిక.

ఈ పుస్తకానికి మొదట మాటలన్ని [illegible] వ్రాయడం ప్రారంభించాను. కొంత కాలం పోయిన తరువాత సంగతులన్నిటిని వివరం చేయవలసి వచ్చింది. అందుకని రెండుపేర్లూ పెట్టాను. యేది తగినదో పాఠకులు నిర్ధారణ చేయాలి.

భాషయొక్క స్వరూపంలో వాడుకభాషలో వ్రాయడంవల్లనే గ్రాంథిక భాషలోనే వ్రాయడం సులభముగా కనిపిస్తుంది. కాని అదొక దీనికి కారణం. వాటిని తెలుగుభాషలో పూర్ణముగా పరిచయం లేకపోవడం కూడ కారణం. నాకంటె [illegible] నిపుణులైన ఎక్కువ అనుభవం గలిగి తెలుగు భాషయొక్క విశిష్టతను బాగా గుర్తించిన తెలుగుభాషాపండితులు వాడుకభాషలో వ్రాయడానికి వచ్చారు. అయినా వారిదే బాగుంటుందని [illegible]. వాడుకభాషా వాదులలోకూడా ఆధి ప్రాయభేదాలు ఉన్నవని నాకు తెలుసు. ఇందులో [illegible] అభిప్రాయాలుకూడా వున్నారు. అన్ని వైపులనుండి తీవ్రమైన చర్చలు జరుగక మానవు. అయినా చర్చజరిగిన తరువాత అవసరమయింది ప్రయోగములు సరిచేయవచ్చునని నాకు [illegible] వ్రాసి అచ్చు వేయించాను. ఈ పుస్తకం వల్ల యేమయిన ప్రయోజనం వున్నా దీ [illegible].

—ఉప్పల లక్ష్మీనారాయణ

ప్రధాని నెహ్రూ. సోషలిస్టు సమాజ నిర్మాణం. పుటలు 1-3.

సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలి అనే ఆదర్శం ప్రత్యేకంగా ఏ ఒక్క పార్టీదిగాని, వర్గానిదిగాని కాదు. సోషలిస్టు సమాజం అనే మాటలను ఒక నినాదం గాగాని, ఓట్లను సంపాదించడానికే కిటుకుగాని వినియోగించటం లేదు. ఒకానొక ఖచ్చితమైన, సంకుచితమైన నిర్వచనాన్ని వాటికి ఆపాదించటం లేదు. కాని వాటి ద్వారా, దేశం ఏ దిక్కుగా పురోగమించ వలసిందీ అనే విషయం మటుకు సుస్పష్టం చేశాం. ఇందులో మాత్రం సందేహం లేదు. ఆ లక్ష్యాన్ని మనం నిశ్చయించు కొన్నాం. ఇక మనకు అదే మార్గం. ఇందు గురించి ఎవరూ పొరపాటు పడ కూడదు. ఆ మార్గాన్ని గురించి నేనొక్కడినే ఆలోచిస్తున్నానని కాదు. గడచిన 40 సంవత్సరాలనుంచి దాన్ని గురించి నేను మాట్లాడుతూనే వున్నాను. కాని యావద్దేశమూ ఇప్పుడు ఈ విధానం గురించే ఆలోచిస్తోంది. ఈ మార్గం పైనే పురోగమిస్తుంది. కాబట్టి ఈ ఆదర్శం యావత్తు దేశంయొక్క సామాజిక సంకల్పం. ఒక్క మాటలో జాతీయ ఆశయం.

పూర్వకాలపు రాద్ధాంత సిద్ధాంతాల్లోంచి మనమంతా బైటపడాలని నా కోరిక. మనముందు ఎన్ని మహావకాశాలు ఉన్నదీ పరికించండి. ఎన్ని ప్రమాదాలను ఎదుర్కొన వలసినదీ ఆలోచించండి. ఈ మహాదేశాన్ని మహాభాగ్యాల దేశంగా రూపొందించ గలిగిన అవకాశాలను సద్వినియోగం చేయండి. శాంతి యుతంగా, ప్రజాస్వామికంగా, సాధ్యమైనంత తక్కువ ఘర్షణలతో దేశాన్ని పునర్నిర్మించాలి. 36 కోట్ల మంది ప్రజలకు సేవచేయటం, అంతే కాదు ప్రపంచానికి కూడా తోడ్పడటం, సోషలిస్టు సమాజాన్ని సిద్ధింపజేయటం శాసనాలతోగాని మరి దేనితో గాని సంబంధించింది కాదు. అవి కావలసినవనూ అవసరమే, ఆ ప్రకారం ఆర్థిక మంత్రి ప్రవర్తించక తప్పదు. కాని నిజానికి మొత్తంమీద మనం ప్రవర్తించేతీరు తెన్నులకు సంబంధించినదే ఈ విషయమంతా. ప్లానింగ్ కమిషన్ ఈ విస్తృతమైన దృక్పథాన్నే అనుసరిస్తోంది. #

పంచాయతీ వ్యవస్థ. సంపాదకీయం. ఆంధ్ర పత్రిక, జూన్, 24, 1961.
పుట 4.

ముందు పంచాయతీలను, పంచాయతీ సమితులను, జిల్లా పరిషత్తులను ఏర్పాటుచేసి ఆతర్వాత అవి ఎట్లావుంటే బాగుంటుందనే ఆలోచన చేయడం బండిని లాగటానికి ఎద్దులనుగాక ఎద్దులను లాగడానికి బండిని కట్టి నట్లు వుంటుంది. ఇప్పుడు సరిగా మన దేశంలో ఈ పంచాయతీ రాజ్యస్థాపన వ్యవహారంలో అదే జరుగుతున్నది. ముందు పంచాయతీలు, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు ఏర్పాటు చేశారు. వాటికి పరిమితమైన అధికారాలు మాత్రమే ఇచ్చారు. పైగా వాటిమీద ప్రతిచోటా ప్రభుత్వోద్యోగుల పెత్తనాన్ని బనాయించారు. ప్రజల చేత ఎన్నిక అయిన ఈ వ్యవస్థలను ఒక్క కలం పోటుతో సూపర్ సీడ్ చేయగల అధికారం కూడా ప్రభుత్వానికి వుంది. ఈ పరిస్థితులలో గ్రామ నాయకత్వం బాగుండలేదని, పార్లమెంటు సభ్యులకు, శాసన సభ్యులకు ఈ వ్యవస్థలో స్థానం వున్నా ఓటు హక్కు లేనికారణాన వాటివల్ల లాభం లేదు. ఎందుచేతనంటే, ఇవి కేవలం డిబేటింగు సొసైటీలు, వీటిలో ప్రజలలో బాధ్యతలను, వికేంద్రీకరించిన అధికారాన్ని నూరి పోద్దామని అనుకోవడం ఒడ్డిలో స్వర్గం ఎక్కుదామని చూచి నట్లే వుంటుంది.

ఇంతకీ ఈ పంచాయతీ రాజ్యం పద్ధతిని అమలులోకి తెచ్చి ఇంకా రెండు సంవత్సరాలు కాలేదు. అప్పుడే ఈ పద్ధతినిగూర్చి ఆలోచించినవారు, నివేదికలు తయారుచేయించినవారు, ఆ నివేదిక సిఫార్సులలో కొన్నింటిని అమలులోకి తెచ్చినవారు పరస్పర విరుద్ధమైన విమర్శలకు దిగుతున్నారు. గ్రామ ప్రజల శీలాన్ని కొందరు మెచ్చుకుంటూవుంటే , కొందరు వాటిని విమర్శిస్తున్నారు. ఆ జనాన్ని కాదు అనుకుంటే, గ్రామాలలో లభ్యం అవుతున్న నాయకత్వాన్ని విమర్శిస్తున్నారు. అంతే గాని, ఈ రెండు సంవత్సరాల అనుభవ ఫలితాలు, పాఠాలు ఏమిటో మాత్రం ఎవ్వరూ ఆలోచించడం లేదు; కాని, ఈ పంచాయతీ రాజ్యంవల్ల దేశం అంతా పూర్తిగా మరమ్మత్తు అయిపోతుందని మాత్రం చెబుతున్నారు.

ప్రణాళికలు ముందడుగు. ప్రణాళికల ముందడుగు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సమాచార పౌరసంబంధముల శాఖ, 1959.

మనది ప్రజాస్వామ్య దేశం. ప్రజల వైపస్యం ద్వారానే మనం సోషలిస్టు సమాజాన్ని నిర్మించుకొనడానికి పూనుకున్నాం. కొన్ని దేశాల్లో అటు ప్రజాస్వామ్యానికి, ఇటు సోషలిస్టు సమాజానికి రెండింటికీ కూడా హింసాయుత సంఘర్షణలు, విప్లవాలు జరగవలసి వచ్చింది. కాని అలాంటి దుస్సంఘటనలు అవసరం లేకుండానే స్వాతంత్ర్యంతోపాటు ప్రజాస్వామ్యాన్ని సిద్ధించుకున్నాము. మన జాతీయోద్యమపు విశిష్టత ఇది. దాని లక్ష్యం కేవలం స్వరాజ్యం కాదు. ఆ స్వరాజ్యం ప్రజా రాజ్యంగా వుండాలి. అందుకే ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని తయారు చేసుకొని, అధికారానికి ప్రజానీకమే మూల విరాట్టు అని నిర్దేశించుకున్నాము. ప్రజలెన్నుకొన్న ప్రతినిధులే రాజకీయ వ్యవస్థను నిర్వహిస్తున్నారు.

అలాగే ఆర్థిక శ్రేయస్సుకుకూడా ప్రజాస్వామిక విధానాన్నే అవలంబిస్తున్నాం. అసలు రాజకీయ వ్యవస్థకు ఎప్పుడైతే ప్రజాస్వామిక విధానాన్ని ఎంచుకొన్నామో, అప్పుడిక ఇతర రంగాలకుకూడా ఆ సూత్రాన్నే వర్తింపజేయాలి. ప్రజాస్వామ్య వ్యవస్థ అంటే ఏమిటి? ఎన్ని తారతమ్యాలు, ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజలలో మొత్తంమీద వివేకమనేది ఉన్నదని, వారు తమ భవిష్యత్తును తాము తీర్చి దిద్దుకోగలరని, వారిపట్ల గాఢ విశ్వాసం వుండడమే. ఏదో ఒకానొక అల్ప సంఖ్యాకుల కూటమి అధికారాన్ని, భాగ్యాన్నికూడా గుత్తగా చేత దక్కించుకొని, ప్రజలకోసం పాటుపడవలసిన దుస్థితి లేదు. దశాబ్దం పైగా స్వరాజ్యం పరిపాలించుకుంటున్నాం. రాజకీయంగా ప్రజాస్వామ్య విధానమనేది ఎంతయు దృఢంగా స్థిరపడ్డది. రెండవ యుద్ధం అనంతరం స్వాతంత్ర్యాన్ని సిద్ధించుకొన్న దేశాలతో పోల్చిచూస్తే, ప్రజాస్వామిక దేశాల శ్రేణిలో మన దేశానిది అగ్రశ్రేణి అంటె అతిశయోక్తి కాదు. స్థిరమై, వృద్ధి చెందుతున్న పరిపాలనా వ్యవస్థ, ప్రజా మోదంతో బలపడుతున్న వ్యవస్థ ప్రధాన అవసరం. అది మనకు చేకూరింది. శతాబ్దాలుగా ప్రజాస్వామిక విధానాన్ని అవలంబిస్తున్న దేశాలుసైతం మన దేశాన్ని మెచ్చి హర్షాన్ని వెలిబుచ్చుతున్నాయి. స్వరాజ్యం వచ్చాక ఒకాన్నొకప్పుడు కొన్ని కొన్ని దేశాల్లో ప్రజల్లో ఐకమత్యం సన్నగిల్లి, [illegible] కలహాలు పెరిగి, ఒకానొక ప్రతిష్టంభన ఏర్పడుతూ వుంటుంది. రాజకీయాధికారంకోసం హద్దులు మీరిన పెనుగులాటలు చెలరేగి, శాంతి భద్రతలకే ప్రమాదం వాటిల్లుతుంది. కాని మన ప్రజానీకపు వివేకం మూలంగా ఇట్టి దుష్ట పరిణామాలకు తావు కలగ లేదు.

డా. నీలం సంజీవరెడ్డి. జిల్లా పరిషత్తులు, ప్రజాస్వామ్యానికి నాంది. ఆంధ్ర ప్రదేశ్ పౌర సంబంధముల శాఖ, 59. పుటలు 2-4.

ఇవ్వాళ షాద్‌నగర్ పంచాయతీ సమితిని మన ప్రధానమంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభోత్సవం చేయటం మన అదృష్టం. పరిపాలనా రంగంలో ఈ వికేంద్రీకరణ విధానమనేది కొత్త పద్ధతి. విప్లవాత్మకమైనది. ఇట్టి అపూర్వ విధానం వారి ఆశీస్సులతో ప్రారంభమవటమే దాని విజయానికి శుభ చిహ్నం. సమాజ వికాస ఉద్యమానికి యీ కొత్త విధానం వెన్నుముక వంటిది. ప్రధాన మంత్రి ఆధ్వర్యాన స్వతంత్ర భారతదేశం కష్టాలలోంచి గట్టెక్కుతున్నట్టే, సమాజ వికాస ఉద్యమం కూడా యీ కొత్త విధానం మూలంగా జయప్రదం అవుతుంది.

ఒక విధంగా యీనాడు సమాజ వికాస ఉద్యమ పరిణామానికే కాక, జాతీయ జీవితానికే ముఖ్యమైన దశ. ఈ ఉద్యమానికి రెండు లక్ష్యాలు పునాది లాంటివి. ఒకటి సమాజంలో సర్వతోముఖమైన అభివృద్ధిని సాధించటం, రెండవది వ్యక్తికి స్వశక్తిని ప్రజాస్వామ్యం ద్వారా సమాజానికి లాభై పనులను పూనుకొనే చొరవను సమకూర్చి, పెంపొందించటం. మరి ఈ రెండు కూడా జాతీయ వికాసానికి ప్రాణప్రద మైనట్టివి.

సమాజ వికాస ఉద్యమం 1952 లో ఆరంభమైంది. అప్పట్లో ఈ రాష్ట్రంలో నాలుగు ప్రాజెక్టులే ఉండేవి. కాని ఇప్పటి మండలాల—బ్లాకుల సంఖ్య 282. 17,991 గ్రామాలలో గ్రామీణ జనాభాలో నూటికి 73 మందికి ఈ ఉద్యమం సహాయ పడుతోంది. ఈ కార్యక్రమాన్ని ఆరంభించి నప్పుడు, చాలామంది అంత ఉత్సాహం చూపలేదు. కాని కార్యక్రమ ఫలితం వారి అపోహలను చెదర గొట్టింది. ప్రజలు ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. కేవలం డబ్బు దృష్ట్యా చూసినా, వారి విరాళాల విలువ రూ. 545 లక్షలు ఉన్నది. అంటే ప్రభుత్వం చేసిన ఖర్చులో సగం అన్నమాట. క్రియా రంగంలో చేసిన కృషి కూడా ఎంతో తృప్తికరంగా ఉంది. దేశంలోని ఇతర రాష్ట్రాలలోని కృషితో పోలిస్తే, మొత్తం 32 ముఖ్యమైన కార్యక్రమాంశాలలో ఇరవయ్యే డింటిలో మన రాష్ట్రం ముందంజ వేస్తోంది. వ్యవసాయ రంగంలో మన కృషి అద్వితీయమైనది.

అయితే ఇంతవరకు కార్యక్రమం అధికారుల వ్యవహారంగానే వుంటూ వచ్చింది. మనం పెట్టుకొన్న గమ్యాన్ని చేరటానికి ఇంకా చాలా దూరం సాగి పోవాలి. అనుభవం బట్టి ఒక విషయం మాత్రం బోధ పడింది. ప్రజల స్వయం

కృషి ద్వారా తప్ప గమ్యాన్ని చేరలేం, అని తేలింది. అభివృద్ధి వికాసాలు రావాలనే సంకల్పశక్తి వారిలోంచే రావాలి. ప్రజల సంకల్పమే యీ ఉద్యమానికి పెరవాహగా ఉండాలి. అంటే బాధ్యత అనే దానిని ప్రజలకే – అప్ప చెప్పేయాలి. అదే వికేంద్రీకరణ. బాధ్యతను ఒకే స్థాయిలో కేంద్రీకరించకుండా, అన్ని స్థాయులలోనూ దానిని పంచటం. ఒక్కమాటలో, ఒక ప్రాంతం తమ భవిష్యత్తును తాము తీర్చి దిద్దుకోవాలి. ప్రభుత్వం అందుకు తోడ్పడుతుంది.

కొమ్మూరి వేణుగోపాలరావు. [illegible]. [illegible] మంజూష. సాహిత్య అకాడమి, న్యూఢిల్లీ. 1953. పుటలు 269,270.

వర్షాకాలం; నిన్నటినుంచీ ముసురుగా వుంది. ఇవాళ ఉదయం తుంపరగా ప్రారంభమై మధ్యాహ్నానికి కల్లా మరీ జోరయింది వాన.

ఇప్పటిదాకా నిద్రపోయి, వాన ఎలా వుందో చూద్దామని ముందు గదిలోకి వచ్చిన చిదంబరానికి తెరిచివున్న కిటికీలోంచి వాన జోరు గోచరించింది. పొరపాటుచేత కిటికీ తలుపులు తెరవబడి వున్నాయి. పడమటి జల్లుకు గది కింద భాగం బాగా తడిసి పోయింది. పంచా, చొక్కా తడుస్తున్నా లెక్క చేయకుండా, వెళ్ళి తలుపులు మూశాడు.

వాన తగ్గలేదు. ఇంకా తగ్గలేదు. ఇప్పుడు నాలు గయింది. ఇంకా కాసేపటిలో అయిదు, మరికాస్త సేపటిలో ఆరు అంతలో చీకటి పడుతుంది. రాత్రి ప్రారంభ మౌతుంది. తిరిగి రేపటి ఉదయం వరకు ఏ పని చేయటానికి వీలు లేదు.

రెండు మూడు నిమిషాలు అలాగే విసుగ్గా ఆలోచిస్తూ నిలబడ్డాడు. అంతలో టప్పుమని ఒక నీటిబిందువు సరిగ్గా నెత్తిమీద పడింది. వెను వెంటనే యింకొకటి. గ్రహించి, తల పైకి ఎత్తే లోగా మరొకటి. తల ఎత్తి చూశాక యింకొకటి; సరిగ్గా యీసారి నోటిలోకి వచ్చిపడింది—తెరిచివున్న నోట్లోకి.

ఛీ. చిరాగ్గా అయిన రెండడుగులు యివతలకు వేశాడు. ఈ సారి భుజం తడిసింది. విసుక్కుని అవతలకు వెళ్ళాడు. ఈ మారు వీపు తడిసింది, చినుకులు చినుకులు చినుకులు గదంతా కురుస్తూనే వుంది. ఎటు వెళ్ళినా తడిశాడు. నేలంతా తడిసి పోయింది. గోడల మీదుగా నీళ్లు కారిపోతున్నాయి. పై కప్పు అంతా తడిసి ముద్దయింది.

పూర్తిగా తడిసిపోయి, తొందరగా లోపలకు వచ్చాడు. ఇల్లంతా నిర్మానుష్యంగా వుంది. మూడే గదులు మొత్తం. ముందు గది అంతా అలా వుంది. మధ్యగదిలో ఒకమూలకి పరవాలేదు. మళ్ళీ వంటగది ఎంతోసేపు విడిచినట్లు చెమ్మగిలి వుంది.

మధ్య హాల్లో పరిచివున్న చాపమీద మళ్ళీ పడుకున్నాడు చిదంబరం.

చలం. మ్యూజింగ్స్-3. దేశికవితామండలి, విజయవాడ-2, 1957. పుటలు 99-101.

శ్రీ శ్రీ తనకి గీతాంజలిలో ఏమీ కనపడ్లేదంటే, ఆ అనుభవాన్ని కాదన లేను, ఏదో అవునని రాయడం తప్పు. ఓసారి నిజంగా జరిగింది. ఇద్దరు స్నేహితులు వాదించుకున్నారు. కాకినాడలో ఉప్పుకొటార్లు ఉన్నాయని ఒకరూ, లేవని వొకరూ. ఇద్దరూ బైలుదేరారు. జగన్నాథపురం, ఉప్పుమళ్ళ దగ్గరికి వెళ్ళారు.

ఇదేమిటి? కనపడ్డాయా ఉప్పుమళ్ళు? ఓడిపోయినావా?
ఇవి ఉప్పుమళ్ళు కావు.
మరి ఏం మళ్ళు?
ఏం మళ్ళో, ఇవి ఉప్పుమళ్ళు కావు.
మరి ఇదేమిటి? ఉప్పుగాక.
అది ఉప్పు కాదు.
రుచి చూడు. ఉప్పగా ఉందా?
లేదు.
మరి ఎట్లా వుంది.
ఎట్లాగూ లేదు. ఎట్లా వున్నా, ఉప్పగామాత్రం లేదు.
పోనీ అందర్నీ అడుగుదామా?
వాళ్ళమాట నాకేం ప్రమాణం? నా స్వంత అనుభవమేగాని?

ఏమైనా పుష్పధనం, పుష్పంలో వుందో నాశికలోవుందో, రెంటి సంయోగంలో వుందో ఎవరు చెప్పగలరు? మొత్తంమీద ప్రపంచంలో ఎట్లా జరుగుతోం దంటే, చాలా మంది అవునని అంగీకరించింది, ఒకరు కాదంటే, దాన్ని సహేతుకంగా నిరూపించలేకపోతే, ఆ కాదన్నవారిది ఆ లోపం అనిపిస్తుంది. అది ప్రత్యేకమైన అపురూపమయిన విషయమైతే, ఆ శాస్త్రంలో నిపుణులైన వారిమాట విలువిస్తోంది. ఈ పద్ధతిలో లోపాలులేవా అంటే లోపాలేకాదు, ఘోరాలే వున్నాయి. కాని ఇంతమాత్రం ఐక్యమూ లేకపోతే ఒకరికి ఒకరం అసలు అర్ధంకాము.

హరీన్ని నేను మొదట బెంగుళూరులో చాలా ఏళ్ళ కిందట కలుసుకున్నప్పుడు నాతో రామదాసుసంగతీ, సిద్ధారూఢస్వామి సంగతీ మాట్లాడారు. జబ్బుగావున్న తనని ఆ యోగిగారి దగ్గిరికి తీసుకవెడితే తప్పకుండా నయమవుతుందన్నారు. నాకు యోగుల మహత్యంలో ఏమీ నమ్మకంలేదనే నేను వెళ్ళననే అన్నాను. హరీన్ ఆ మాటకి, నా మాట నమ్మలేవా? నేను వృథాగా మాట్లాడే మనిషినా? ఆయన మహత్యంవల్ల నేను కొండమీది నుంచి కిందికి భూమికి రెండడుగులు ఎత్తున ఎగురుతూ వెళ్ళాను అన్నారు. హరీన్ నాతో

అబద్ధమాడడంవల్లయని లేమీ ప్రయోజనం లేదు. తన గొప్పని చెప్పడానికి అబద్ధం చెప్పటంలేదని అని మనస్సే చెప్తుంటోంది. చాలా విశ్వాసంగా నేనున్న బాధ నించి నన్ను తప్పించాలనే ప్రేమవల్ల మాట్లాడుతున్నారు. సులభంగా మోసపోయే మూర్ఖుడుకాదు. మిత్రుడు చాలా తర్క విచారకుడు.

వైకుంఠరావుతో అన్నా నీ నూటం. హార్డీస్ లాగు లాడని అనాదు నాకు తెలీదు. వైకుంఠరావు ఏమన్నాడంటే చూడనగా ఆ ఎగురుతున్నా నను కున్నప్పుడో, నీతో ఆ మాటలు చెప్తున్నప్పుడో, ఒకప్పుడన్నా హార్డీస్ లాగే వుండి వుండా అన్నారు; ఈ నాడూ హార్డీస్ గాని నేనుగాని భగవాన్నించి మామీద ప్రసరించిన అనుగ్రహం మా అనుభవమంటే, మేము మూర్ఖుల మని తీర్మానించడం చాలా అపచారం. చింతపండు నోట్లో వేసుకుని పుల్లగా ఉంది అని ఎవరన్నా అంటే, ఆ పులుపు ఆ చింతపండుదికాదు, నిన్న నువ్వు తిన్న గోంగూర పులుసుది అనిగాని, పుల్లావుంది అని గట్టిగా అనుకున్నావు గనక అట్లా అని పించింది అనిగాని అంటామా?

చింతా దీక్షితులు. నీతిపాఠము. పోస్తకము. నవ్యసాహిత్య పరిషత్తు,
గూడూరు, 1946.

ఈకాలంలో కుర్రాళ్ళకి పాఠశాల్లో నీతిబోధ చెయ్యక పోవడం చాలా పొరపాటని చాలా కాలంబట్టి నావుద్దేశ్యం. చదువయిపోయిన తర్వాత కుర్రవాళ్ని ప్రపంచకంలో వదిలి పెట్టినప్పుడు వాడికి ఎక్కువ సహాయకారిగా వుండి సంసార సాగరాన్ని యీదడానికిగాని దేశపురోభివృద్ధికి తోడ్పడడానికి గాని అర్హత కలిగించేది నీతిబోధ అవుతుంది గాని—ఈ గణితశాస్త్రాలు, దేశచరిత్రలు, భూగోళ ఖగోళ చరిత్రాదులు కానేరవు. ధైర్యశక్తి, విద్యశక్తి, దేశభక్తి యిత్యాది శక్తులు కుర్రతనంలోనే నూరి పొయ్యక పోయినట్లయితే పిల్లవాడు ప్రపంచకంలో ప్రవేశించడంలోనే వ్యసనాలకు లోబడిపోతాడు. నీతిబోధ లేకపోవడం వల్లనే యీకాలపు కుర్రవాళ్లు తల్లిదండ్రులకు లొంగక యిష్టంవచ్చినట్లు సంచరిస్తూ జీవాన్నీ బుద్ధినీ పాడుచేసుకుంటున్నారు. తల్లిదండ్రులు చెప్పినట్లే ప్రపంచకంలో కుర్రవాళ్లందరూ నడుచుకున్నట్లయితే ఈ ప్రపంచకం యిప్పుడున్న విధంగా వుండక సీదాగా స్వర్గప్రపంచమై వుండేది. ఈ కొత్త ప్రపంచంలో జైళ్ల అవసరం లేదు. మరఫిరంగు లుండక్కరలేదు. కోర్టులు అసలే అవసరంలేదు. కాని ఈకాలం కలికాలంగదా. అందుచేతనే పితృవాక్య పరిపాలకులు చాలా అరుదుగా వున్నారు. అయినప్పటికీ నీతిబోధ తల్లిదండ్రులు చెయ్యక పోవడం చాలా తప్పు. పోనీ వాళ్లు చెయ్యకపోతే పోయిరి, బడులలోనైనా చెయ్యక్కరలేదూ? ఈలోపం తీర్చడానికనే కొందరు ప్రముఖులు, దేశభక్తితో పురిగొల్పబడి, విద్యార్థుల కోసమని కొత్త కొత్త పత్రికలు పెట్టి, ఉపన్యాసాలిచ్చి పాటుపడుతున్నారు. వీరివంటివారే మరికొందరు పనిపాటలు లేక వుద్యోగాలు దొరక్క ఏమి చెయ్యడానికీ తోచక—పోనీ విద్యార్థులకీ నీతిబోధనైనా చెయ్యవచ్చునని. దానివల్ల పుణ్యం పురుషార్థం కూడా—అనుకొని, కొత్త కొత్త విద్యార్థి పత్రికలు పెట్టి దేశసేవ చేస్తున్నారు. దేశ సేవతో బాటు వీరు భాషా సేవ కూడా చేస్తున్నట్లు అనుకొంటున్నారు. వీరా క్రియా ద్వర్థ కరీ బభూవ అన్నట్లు వీరిని ప్రజలు మెచ్చుకుం టున్నారుగాని కుర్రాళ్లు వీరి పత్రికలు చదవక పోవడం చాలా నీచమైన పని. వీరి కోసమని ధన ప్రయాసలకు వెనుదియ్యక పత్రికలు పెట్టితే వాటిని వీరు చదవక పోవడంకన్న తప్పుపని మరి ఏ మున్నది? చదవక ఈ కుర్రవాళ్లు యథా ప్రకారం కాఫీ హోటల్సుకి వెడుతున్నారు. క్రాపింగు లుంచుకుంటున్నారు. నాటకాల్లో వేషాలు వేస్తున్నారు. భావగీతాలు వ్రాస్తున్నారు. నవలలు చదువుతున్నారు. పెద్ద పిన్న తారతమ్యం తెలియకుండా ప్రవర్తిస్తున్నారు. ఈ పత్రికలు చదవక పోవడానికికూడా కారణం

యుక్త వయస్సులో నీతిబోధ చెయ్యక పోవడమే కాని మరి వరది కాదు. ఈ సంగతి గుర్తెరిగి మా కుర్రవాళ్లకి వాళ్ల చిన్నప్పటినుంచీ నీతి బోధ చెయ్యడానికి పూనుకొని ఆ విధంగా చేస్తున్నాను. నేను చేస్తూన్న యీ వుత్తమ కార్యమును మెచ్చుకొని వాళ్ళూ కృతజ్ఞత చూపడం లేదు. లోకమూ చూపడం లేదు. నిజంగా జ్ఞానాభివృద్ధికి తోడ్పడేవారికి యీ కాలంలో మెప్పు లేదు..........

అడపా దడపా మావండి కుర్రవానికి నీతిబోధన చేస్తూ వుంటాను గాని మా పెద్ద కుర్రవాడి విషయంలో మాత్రం ఎక్కువ జాగ్రత్త తీసుకొని ప్రతిదినం ఏదో ఒకవిధంగా సమయం చూసి సూక్తిరత్నములు నాలుగయిదు యిస్తూ వుంటాను. సాధారణంగా సాయంకాలం భోజనాలుచేసిన పిమ్మట అరుబయట మావాడిని కూచోబెట్టి నీతిబోధ చెయ్యడం నా అలవాటు. వాడు అప్పుడే కునికి పాట్లు పడడం వాడి అలవాటు. నీతిబోధ చెయ్యడానికిగాని, ఒక పాఠము మొదలు పెట్టడానికి గాని కొంత తరహ వుంది. బోధన ఒక్కమారు కూచునే కూచోవడం లోనే హరిః ఓం అని మొదలు పెట్ట కూడదు. ముందు ముందుగా కుర్రవాడి మనస్సు కొంత దోహదం చేసి పిమ్మట నీతి బీజాలు నాటవలెను. భూమి దున్నటం ఎటువంటిదో బోధకు ఈ దోహదం అటువంటిది. ఈ నాటి విద్యాబోధకు యిది కీలకము—మూలసూత్రము. ఆ సంగతి గ్రహించిన వాడ నగుటచేత నేను ఒక నాడు మా వాడిని కూచోబెట్టి నీతి బోధకు దోహదం ప్రారంభించాను. అసలు మావాడికి చెప్పదలుచుకొన్న నీతిపాఠము మాతృ భక్తిని గురించి. మా వాడు తరుచు తన తల్లితో భోజనం చేసేటప్పుడూ, బళ్లోకి వెళ్తున్నప్పుడూ, ఏదైనా పని చెప్పినప్పుడూ యితి అంటే ప్రతంటూ వాదం చేస్తూ వుంటాడు. ఆ దురభ్యాసం మానిపించాలనే వుద్దేశంతో యీ పాఠం మొదలు పెట్టాను. ఏమంటారా—భలానా శ్రీరామయ్యగారి అబ్బాయి నీతిమంతుడూ, బుద్ధిమంతుడూ అనిపించుకుంటే తండ్రిగారికి ఘనతగాని పట్టి అల్లరి పిల్లవాడనిపించుకుంటే తండ్రికేమి ఘనత? బాల్యంలో పిల్లవాడు చేసిన తప్పులన్నీ తండ్రివేగా.

అబ్బాయీ, మనవూళ్లో పెళ్లిళ్లు అవుతున్నాయి చూస్తున్నావురా?
ఆ, నేచూస్తున్నా. నాన్నా!—ఎంచక్కా వాళ్లంతా—
ఏమిటి చెప్పు?
నాన్నా, వాళ్లంతా పల్లకీ ఎక్కి ఊరేగుతూండడే చూశాను
ఇంకేమేమి చూశావు చెప్పు
నాన్నా, పల్లకీలో ఎక్కితే ఏలాగ వుంటుంది?
బాగానే వుంటుందిగాని, ఇంకా ఏమేమి చూశావో చెప్పు
నాన్నా—మరి—పల్లకీలో ఎవ్వలంటే—మరి—పల్లకీలో ఎక్కడం ఏలాగ?
పల్లకీలోనా—పెళ్లి చేసుకుంటే సరి. కాని నీవింకా ఏమేమి చూశావు చెప్పు

చాటువుగానే కురుతునాను. ఇక్బాల్. వృత్తాంత ౨౦-౧౧ ఇస్లామిక్ సంస్కృతి సాహిత్య అకాడెమి, న్యూ ఢిల్లీ, ౧౯౫౮.

అయినవేం? మహారాజు ఇలా ఇష్టం కలుగుతున్నా ఇంకెలాగా సంబంధాలు తీసుకురావాలని అని తనను గురించి ఎవరన్నా స్నేహితులు అనుకుంటున్నప్పుడు శ్వేతాంబరానికి కొద్దిగా గర్వమూ, అంత కంటె ఎక్కువ భయమూ కలిగేది.

తన శక్తిలో తనకే లేని నమ్మకం తన స్నేహితులకు ఎందుకుండాలి? ఒకవేళ తాను హనుమంతుడల్లే తన శక్తిసామర్థ్యాలను గుర్తించలేకుండా ఉన్నాడా? అయితే, తనకూ, హనుమంతుడికీ ఒక్క చిన్న విషయంలో పోలిక లేదు—హనుమంతుడు పొగిడితే విజృంభించేవాడు; ఏమాత్రమైన పొగడ్త తనను కుంగదీస్తోంది.

రెండు సంవత్సరాలుగా తాను కళ్యాణికి తగినవాడెవడన్నా దొరుకుతాడా అని వెయ్యికళ్లతో చూస్తున్నాడు. శ్రమాపేక్షాలయ్య అటువంటి వాడెవడూ ఇంతవరకు కనిపించలేదు. ఎవరన్నా తాము సహాయం చేయగలరా అని అక్కలనూ మిత్రులనూ అడుగుదామన్నా వాళ్లు తన అసహాయత్వాన్ని గుర్తించేట్లు లేదు.

శ్వేతు పెద్దదానికింకా పెళ్లి చేయడు కాదేం?

అని ఇవాళ అనుకున్నా రేపే చెప్పు చేస్తారు. మనవాడి లోటి ఏమంత కష్టమైన పని కాదంటే తన బంధువు లేకపోయినా జరిగిన ఈ సన్మానము శ్వేతాంబరం తన చెవులారా విన్నాడు. తాను వింటున్నట్టు వాళ్లకి తెలీదు. అందువల్ల అవి అప్పుడాల మాటలనుకోవడానికి లేదు.

అప్పుడు, తన అసమర్థత ఒక్కడూ గమనించరు. ఆ కారణంచేత తాను బాధ్యతాయుతంగానే పోతున్నాడు. అందుకంటె తనకు కలిగిన లాభం అనగా అంతకూడా లేదు. అన్ని విషయాలలోనూ తనను నిశ్చయంగా నమ్ముతుండే తన భార్య గుణవతి కూడా, మీరు పని చెయ్యటాని వెనకాలే క్షణంలో దానికి సంబంధం కుదరక పోయిందా? మీకసలు తగిన వాడెవ్వడైనా ఉంటాడా? అంటుంది తప్ప ఇది నేను అనుకునే కాదు. మరోసారి ఇన్నాళ్ళయిపోయింది అనదు...

తనలో ఇంత మందికి విశ్వాసం ఉండడానికి గల కారణాలు శ్వేతాంబరానికి తెలియకపోలేదు. ప్రేమ పంచు రూపాయల జీతగాడు, పలుకుబడి గలవాడు. నా కూతురికి పెళ్లి చేస్తున్నాను అనాడంటే ఎంత మంది కుర్రాళ్లు ఎగబడక పోతారా అని కొందరు బంధువుల నమ్మకం. ఎంతమంది స్నేహితుల కూతుళ్లకో సంబంధాలు కుదిర్చాడు. తన కూతుళ్లకు కుదర్చ లేడా అని మరికొందరి ఉద్దేశం.

